క్లుప్తంగా

పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి జీవరత్నం

ఖానాపూర్: నిధుల కొరతను దృష్టిలో ఉంచుకొని పంచాయతీల పరిధిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి జీవరత్నం అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పలుశాఖల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నిబంధనల ప్రకారం దుకాణాలకు ట్రేడ్‌లైసెన్స్‌లు ఇవ్వాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించి పారిశుధ్య నిర్మూలన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్‌రావు, సిబ్బంది తదితరులున్నారు.

కుర్చీలు అందజేత

బాసర: మండల కేంద్రంలోని కొట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఉపాధ్యాయులు కుర్చీలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, ఉపాధ్యాయుడు గంగాదాస్ కలిసి రూ.మూడు వేల విలువైన కుర్చీలను విద్యార్థులకు సమకూర్చారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

పెంబి: నవంబర్ 2021 వరకు డిగ్రీ పూర్తిచేసిన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్, ఓటరు ఐడీ కార్డు, డిగ్రీ మెమో (గెజిటెడ్ సంతకం) కల్గిన జిరాక్స్‌లతో తహసీల్దార్ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసువాలన్నారు. వచ్చే నెల ఆరో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

పాఠశాలకు దాతల విరాళం



దాతలను సన్మానిస్తున్న మల్కాగౌడ్, సిబ్బంది

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, భోజారం, నారాయణ్, భోజన్న, గంగాకిషన్ విరాళాలు అందించారు. బుధవారం వీరిని పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మల్కాగౌడ్, సిబ్బంది సన్మానించారు. మన్మద్ గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి రూ.30 వేలు, రాజారాం రూ.13వేలు, గంగాకిషన్ రూ.మూడు వేలను విరాళంగా అందించారు. నాయకులు,ఉపాధ్యాయులు ఉన్నారు.

20న విలీన సభ



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న గంగన్న

లక్ష్మణచాందా: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈనెల 20న నిర్వహించే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా విలీనం సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలీనసభ గోడప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. 1978లో రాష్ట్రంలో ఐఎఫ్‌టీయూ ఏర్పడిందని.. లక్ష మంది కార్మికులకు సభ్యులుగా చేర్పించామని పేర్కొన్నారు. ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్.లక్ష్మి, పుష్ప, ఉమారాణి, కవిత తదితరులున్నారు.

ఇన్‌చార్జి వీసీ తొలగింపుపై హర్షం

నిర్మల్: బాసర ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జి వీసీగా ఉన్న వెంకటరమణను తొలగించి ఆయన స్థానంలో జేఎన్‌టీయూహెచ్ సీనియర్ ప్రొఫెసర్, రెక్టార్ ఏ.గోవర్ధన్‌ను నియమించడంపై తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ఫర్ సాలిడారిటీ(టీఎస్‌ఏఎస్) బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. తమ ఆందోళనలు, వినతులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని టీఎస్‌ఏఎస్ నాయకులు పేర్కొన్నారు. వెంకటరమణ తొలగింపుతో వర్సిటీకి ఉపశమనం దక్కిందని.. కొత్త ఇన్‌చార్జి వీసీ హయాంలో మార్పులు ఉంటాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

శబరిమలకు భక్తుడి పాదయాత్ర

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామానికి చెందిన రామ్‌పటేల్ బుధవారం శబరిమలకు పాదయాత్రగా బయలుదేరాడు. 40 రోజులపాటు నాలుగు రాష్ట్రాలమీదుగా శబరిమల వెళ్లనున్నట్లు రామ్‌పటేల్ తెలిపారు. అనంతరం రామ్‌పటేల్‌స్వామిని గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.

విధుల్లో చేరిన కొత్త పంతుళ్లు



పెంబిలో నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు



కడెంలో నియామకపత్రాలతో ఉపాధ్యాయులు



ఖానాపూర్ ఎంఈవో కార్యాలయం వద్ద నూతన ఉపాధ్యాయులు



కుభీర్‌లో మాట్లాడుతున్న ఎంఈవో

తానూరు: డీఎస్సీ–2024లో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు తమకు కేటాయించిన పాఠశాలల్లో బుధవారం విధుల్లో చేరారు. మండలంలో 35 మంది ఎస్జీటీల ధ్రువపత్రాలను ఎంఈవో నరేందర్ పరిశీలించి వారికి నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మల్లన్న, ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు భూమన్నయాదవ్, పీఆర్టీయూ నాయకులు పందరి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

కడెం: మండలానికి కేటాయించిన ఆరుగురు స్కూల్ అసిస్టెంట్లు, 21 మంది ఎస్జీటీలకు బుధవారం ఎంఈవో షేక్ హుస్సేన్ తన కార్యాలయంలో నియామకపత్రాలు అందజేశారు.

బాసర: మండలంలోని బిద్రెల్లి, సాలాపూర్, సావర్గం, బాసర ప్రాథమిక పాఠశాలల్లో శృతి, శ్వేత, వైష్ణవి, అనన్య అనే నలుగురు ఎస్జీటీలు విధుల్లో చేరారు. వారికి కాంప్లెక్స్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సురేశ్, ప్రధానోపాధ్యాయుడు బడకల గంగారావు నియామక పత్రాలు అందజేశారు.

ఖానాపూర్‌కు 23 మంది..

ఖానాపూర్: డీఎస్సీ–2024 ద్వారా మండలానికి వచ్చిన 23 మంది నూతన ఉపాధ్యాయులు పలు పాఠశాలల్లో విధుల్లో చేరారు. స్కూల్ అసిస్టెంట్లు 16 మంది, ఎస్జీటీలు ఏడుగురికి పోస్టింగ్‌లు ఇచ్చినట్లు ఎంఈవో ప్రేమ్‌సాగర్ తెలిపారు. నూతన ఉపాధ్యాయుల రాకతో బదిలీ అయి రిలీవ్ కావాల్సిన ఉపాధ్యాయులను సైతం రిలీవ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇతర మండలాల నుంచి రిలీవ్ అయినవారు సైతం మండలంలో చేరారని వివరించారు.

ఒక్క మస్కాపూర్‌లోనే 7 ఏస్‌ఏలు..

మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌కే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు(ఎస్‌ఏ)–7 మంజూరయ్యాయి. హిందీ–1, సోషల్–2, బయోసైన్స్–2, మ్యాథ్స్–1, ఫిజికల్ సైన్స్–1, సుర్జాపూర్‌లో బయోసైన్స్–1, రాజూరాలో సోషల్–1, బీర్నందిలో సోషల్–1, బీర్నందిలో బయోసైన్స్–1, ఖానాపూర్ బాలికల పాఠశాలలో సోషల్–1, ఖానాపూర్ ఉన్నత పాఠశాల బయోసైన్స్–1, ఉర్దూ బయోసైన్స్–1, ఉర్దూ సోషల్–1, తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల హిందీ–1 ఉపాధ్యాయులు చేరారు. ఎస్‌జీటీలు కోలాంగూడ–2, ఎర్వచింతల్–1, గోసంపల్లె–1, దేవునిగూడెం–1, కుసుంపూర్–1 పోస్టు మంజూరు అయ్యాయి.

పెంబి మండలానికి 27 మంది..

పెంబి: మండలంలోని పలు పాఠశాలలకు 27 మంది ఉపాధ్యాయులను కేటాయించారు. ఇందులో ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు కాగా 24 మంది ఎస్జీటీలు. వారికి పెంబి విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో రాంచందర్ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం తమ కేటాయించిన పాఠశాలల్లో వారు విధుల్లో చేరారు.

కుభీర్: నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఎంఈవో రాజులదేవి విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని పాఠశాలలకు 51మంది ఉపాధ్యాయులను కేటాయించగా.. అందులో 49 మంది విధుల్లో చేరారు. వారితో ఎంఈవో సమావేశమై పలు సూచనలు చేశారు. పల్సి, గొడ్సర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దొంతుల సురేశ్, శంకర్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిది మంది కొత్త ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి గంగాధర్ నియామకపత్రాలు అందించారు. గొడిసీర్యాల, భూత్కూర్,



తానూరు: ఎల్వి ప్రాథమిక పాఠశాలలో సంతకం చేస్తున్న కొత్త ఉపాధ్యాయుడు అఖిల్



బాసరలో..

ఆకొండపేట ప్రాథమిక పాఠశాలలకు 8మంది ఉపాధ్యాయలను కేటాయించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

దస్తురాబాద్: మండలంలోని వివిధ పాఠశాలల్లో చేరేందుకు వచ్చిన నూతన ఉపాధ్యాయులను దస్తురాబాద్‌లో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో గంగాధర్, పీఆర్టీయూ అసోసియేటెడ్ అధ్యక్షుడు కోట వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్, మండలాధ్యక్షుడు షరీప్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఖానాపూర్: మండలంలోని సత్తన్‌పల్లి మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడిగా నాసాని రాజమల్లు, ఉపాధ్యక్షుడిగా బీర్కూరి వినోద్, కోశాధికారిగా నాయిని రంజిత్, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల గంగన్న ఎన్నికయ్యారు.

గోదావరి హారతి కార్యక్రమం

బాసర: మండలకేంద్రంలోని గోదావరి నది ఘాట్–1 వద్ద సరస్వతీ దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం గోదావరి హారతి నిర్వహించారు. వైదిక బృందం, భక్తులు పాల్గొన్నారు.

20వరకు గడువు

కుంటాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందేందుకు ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తుకారాం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈరోజు

ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచలన్

నిర్మల్‌టౌన్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న తరుణంలో నిర్మల్ నగరశాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో పథ సంచలన్, విజయదశమి ఉత్సవం నిర్వహించనున్నట్లు నగర సంచాలక్ డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమం ప్రారంభమవుతుందని.. వక్తగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత కార్యవాహ కచం రమేశ్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. తరలిరావాలని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను కోరారు.

చెక్కులు పంపిణీ

తానూరు: మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ లింగంమూర్తి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంజూరైన 149 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అందించనున్నట్లు పేర్కొన్నారు.

ఆగమేఘాలపై ప్రమాణ స్వీకారం

- మొన్న హైకోర్టు స్టే.. నిన్న ఎత్తివేత
- ప్రమాణ స్వీకారం చేసిన సారంగాపూర్ ఏఎంసీ

సారంగపూర్: సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) చైర్మన్‌గా అబ్దుల్‌హాదీ, డైరెక్టర్లు బుధవారం రాత్రి ఆగమేఘాలపై ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం మాజీ ఏఎంసీ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బొల్లోజి నర్సయ్యలు.. అబ్దుల్ హాదీ బీసీ కాదని రిజర్వేషన్ ప్రాతిపదికన తనకు ఈ పదవి ఇవ్వొద్దని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఏఎంసీ చైర్మన్ పదవిపై స్టే ఇచ్చింది.



ప్రమాణ స్వీకారం చేస్తున్న సారంగపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ, డైరెక్టర్లు

హైకోర్టు స్టే చెల్లదంటూ హాదీ తరఫున అడ్వకేట్ మునిగెల ప్రణవ్.. హాదీ కులధృవీకరణ పత్రం, ఇతర డాక్యుమెంట్లు బుధవారం హైకోర్టుకు అందించడంతో స్టేను నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈనేపథ్యంలో సారంగపూర్ ఏఎంసీ కార్యాలయంలో జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్, సారంగాపూర్ ఏఎంసీ కార్యదర్శి దూమ్లా నాయక్ సమక్షంలో చైర్మన్‌గా అబ్దుల్ హాదీ, వైస్ చైర్మన్‌గా లక్కడి శంకర్‌రెడ్డి, డైరెక్టర్లుగా ఏనుగు ముత్యంరెడ్డి, సుభాశ్‌రెడ్డి, సాద ప్రశాంత్, రాథోడ్ పుష్ప, కొత్తకాపు పోతారెడ్డి, నేరడిగొండ శ్రీనివాస్, తాటి మహిపాల్, అహ్మద్ ముక్తార్, ఆత్రం నాగోరావు, పడిగెల కేదారినాథ్, మాణిక్‌ను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏఎంసీ మాజీ అధ్యక్షుడు రాజ్‌మహ్మద్, మాణిక్‌రెడ్డి తదితరులు నూతన కమిటీని సన్మానించారు.

కొలువుదీరిన నిర్మల్ ఏఎంసీ పాలకవర్గం

నిర్మల్‌చైన్‌గేట్: కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని నిర్మల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ సామ భీంరెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. ఎంపికైన డైరెక్టర్లతో కలిసి చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ)ని పలువురు సన్మానించారు. చైర్మన్ భీంరెడ్డి, వైస్ చైర్మన్ ఈటల శ్రీను మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల ప్రయోజనాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. మాకు బాధ్యతలు



నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం

అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావుకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారుల్లో పౌష్టికాహార లోపం నివారించాలి

సారంగపూర్: చిన్నారుల్లో పోషకాహార లోపం నివారించేలా తల్లిదండ్రులు, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి అన్నారు. మండలంలోని జామ్, ధని, యాకర్‌పెల్లి గ్రామాల్లో వైద్యాధికారి వేదవ్యాస్‌తో కలిసి ఎత్తు, వయసుకు తగిన బరువు లేని చిన్నారులకు మందులు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కేంద్రాల్లో అందించే బాలామృతం, కోడిగుడ్లు పిల్లలకు అందిస్తే వారిలో ఎదుగుదల లోపం నివారించవచ్చని పేర్కొన్నారు.



కడెం : అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయగౌరీ, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణమోహన్ గౌడ్, రాధ, శాలిని, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, జ్యోతి, అమృత, పద్మ, రమాదేవి, పుష్ప తదితరులు ఉన్నారు.

పోషకాహారంపై శ్రద్ధ తీసుకోవాలి

కడెం: ఐదేళ్లలోపు చిన్నారులు పోషకాహార లోపం బారిన పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి కె.శివకుమార్, ఆర్‌బీఎస్‌కే వైద్యులు నాగరాజు పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం మండలంలోని మాసాయిపేట్, నర్సాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు. 62 మంది చిన్నారులను పరీక్షించి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. వైద్యసిబ్బంది వేణుగోపాల్, రేణుక, భూమయ్య, నిహారిక, కృష్ణవేణి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

అర్ధశతాబ్ది ఉత్సవాలకు తరలిరావాలి

కడెం: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 24న నిర్వహించే పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాలకు విద్యార్థులు, మేధావులు తరలిరావాలని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ జిల్లా మాజీ అధ్యక్షుడు సునారికారి రాజేశ్, పాకనాటి రాజేందర్, రాజలింగం, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల హక్కుల కోసం పోరాడిందన్నారు. జార్జిరెడ్డి నాయకత్వంలో ఏర్పడిన పీడీఎస్ 1974లో పీడీఎస్‌యూగా రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, నాయకులు, మేధావులు రావాలని కోరారు. కార్యక్రమంలో దుర్గం లింగన్న, తదితరులు న్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

లోకేశ్వరం: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలని లోకేశ్వరం పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ధర్మోరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సీఈవో చిన్నయ్య, మామిడి నారాయణ్‌రెడ్డి, భాస్కర్, చిన్నోల్ల భోజారెడ్డి, సాయాగౌడ్, నరేశ్, మోహన్ తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్: మండలంలోని బన్సపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయాబీన్, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చసుకోవాలని చైర్మన్ పి.వీ.రమణారెడ్డి కోరారు. దిలావర్‌పూర్ సంఘ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ స్వాతి, వ్యవసాయాధికారి రాజశేఖర్‌రెడ్డితో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏఈవోలు మౌనిక, తేజశ్విని, డైరెక్టర్‌లు సుధాకర్‌రెడ్డి, సీఈవో సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మోరలో కేంద్రం ప్రారంభిస్తున్న రత్నాకర్‌రావు

ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక సభకు కోర్టు అనుమతి

దిలావర్‌పూర్: మండల కేంద్రం, గుండంపల్లి గ్రామాల నడుమ చేపట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలో బుధవారం తలపెట్టిన భారీ బహిరంగసభకు కోర్టు నుంచి అనుమతులు రాలేదు. దీంతో సభ వాయిదా పడింది. రైతుల పక్షాన ఈనెల 18న సభ నిర్వహించుకోవాలని కోర్టు అనుమతి ఇవ్వడంతో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. కోర్టు తీర్పును స్వాగతిస్తూ దిలావర్‌పూర్‌లో రైతులు, ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేఖ పోరాట సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షిప్త వార్తలు

అందరికీ పని కల్పిస్తాం

కుంటాల: ఉపాధిహామీ పథకం కింద అర్హులైన కూలీలకు పని కల్పిస్తామని ఈజీఎస్ ఏపీవో గట్టుపల్లి నవీన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఓలాలో 2025–26లో చేపట్టే పనుల గుర్తింపు, ప్రణాళికల తయారీపై గ్రామసభ నిర్వహించారు. టీఏ కార్తీక్, ఎఫ్ఏ వాణి పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని బూరుగుపల్లి(జి), రాంపూర్ పంచాయతీలోని నసీరాబాద్ గ్రామాల్లో 2025–26లో చేపట్టే ఫార్మేషన్ రోడ్డు, పైపు కల్వర్టు నిర్మాణం, ఊట కుంటల నిర్మాణం కోసం బుధవారం ఇన్‌చార్జి ఏపీవో జగన్నాథ్ ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లు కొలతలు తీసుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు నర్సయ్య, రాజ్‌మహమ్మద్ పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

భైంసారూరల్: మండలంలోని పేండ్‌పెల్లిలో బుధవారం ఎమ్మెల్యే రామారావుపటేల్ చిత్రపటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. పేండ్‌పెల్లి గ్రామ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, రామారావుపటేల్‌కు ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నర్సారెడ్డి, సోలంకి భీంరావు, పండిత్‌రావు, వెంకట్‌రెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ (జి): మండలంలోని నందన్, బామిని (బి), కుంటాల మండలం అంబకంటి గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం రూ.రెండు కోట్లు మంజూరు చేసింది. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్ చిత్రపటానికి నందన్ గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు.

కుంటాల: మండలంలోని అంబకంటి నుంచి నర్సాపూర్(జి) మండలంలోని బామ్ని (బి) మీదుగా నందన్ క్రాస్ రోడ్డు బీటీ మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.రెండు కోట్లు మంజూరు చేసింది. ఎమ్మెల్యే రామారావు పటేల్ చిత్రపటానికి బుధవారం అంబకంటి గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిప్పెర వెంగళరావు, మాజీ ఎంపీటీసీ సుధాకర్ పాల్గొన్నారు.

కుభీర్‌లో పాక్షిక బంద్

కుభీర్: మండల కేంద్రంలో బుధవారం పలువురు పాక్షికబంద్‌కు పిలుపునిచ్చారు. దుర్గామాత నిమజ్జనం సందర్భంగా ఈనెల 13వ తేదీ రాత్రి కొందరు యువకులు నృత్యాలు చేస్తూ.. ప్రజలకు ఇబ్బంది కల్గించారని ఓ వర్గం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కుభీర్ పోలీసులు బుధవారం ఉదయం 15మంది యువకులను అరెస్ట్ చేసి పలువురిపై కేసు నమోదు చేశారు. సదరు యువకులపై కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని హిందూ సంస్థల నాయకులు కుభీర్ బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో భైంసారూరల్ సీఐ నైలు వచ్చి హిందూ సంస్థల నాయకులతో మాట్లాడినా ఫలితం లేకపోయింది. వారు బంద్ కొనసాగిస్తామని స్పష్టం చేయడంతో ఎస్పీ జానకీ షర్మిల వచ్చి నిరసనకారులతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరగా.. వారు శాంతించి బంద్ విరమించారు. అనంతరం యువకులను సాయంత్రం విడుదల చేశారు.



ఆందోళన చేస్తున్న వారితో ఎస్పీ జానకీషర్మిల

మూడోరోజుకు నిరసన

ఖానాపూర్: ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల్లో చదివిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని పట్టణంలోని ఎస్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డిమాండ్ చేశారు. ప్రైవేటు కళాశాల యాజమాన్యాల సంఘం పిలుపుకు మద్దతుగా మూడో రోజు నిరసనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎనుముల స్వామి, రాజు, సదాశివ్, శరణ్య, తదితరులున్నారు.

కుంటాల: ప్రభుత్వం ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని టీపీడీపీఎంఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోయ సాయిలు పేర్కొన్నారు. మూడో రోజు సమ్మెలో భాగంగా బుధవారం మండలంలోని కల్లూరు వాసవి డిగ్రీ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్ శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో బాగంగా బుధవారం పలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు చక్రపాణి నర్సింహమూర్తి, కోటపల్లి అనీశ్, నితీశ్ ఆచార్య ఆధ్వర్యంలో అశ్వయుజ శుద్ధ చతుర్దశి, నిత్యహవనం, బలిహరణం కార్యక్రమాలు చేపట్టారు. రాత్రికి నర్సింహమూర్తి దోపుకథ కాలక్షేపం నిర్వహించారు.

పీఆర్ ఏఈఈగా సురేందర్

కడెం: కడెం, దస్తురాబాద్ మండలాలకు పంచాయతీరాజ్ ఏ ఈఈగా సురేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దస్తురాబాద్ మండలం బుట్టా పూర్‌కు చెందిన సురేందర్ ఇటీవల పంచాయతీరాజ్ ఏఈ ఈగా ఉద్యోగం సాధించాడు. ఇక్కడ ఏఈఈగా పని చేసిన లవకుమార్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సురేందర్ వచ్చారు.